

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

## అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం


## స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం

## ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో పేదలకు గృహ సదుపాయం కల్పించడమే లక్ష్యంగా 'ఇందిరమ్మ ఇళ్లు' పథకాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రారంభించి అసంపూర్తిగా వదిలిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. శాసనసభలో గృహ నిర్మాణంపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సుమారు 21 లక్షల ఇళ్లు నిర్మించారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో గత ప్రభుత్వం అనుమతించిన లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అనేక పనులు ఇంకా పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు పెండింగ్‌లో ఉండగా, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ ఇళ్లను పూర్తిచేయడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటికే కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లు లబ్ధిదారులు స్వాధీనం చేసుకోలేదని, వారికి మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అందులో 6 వేల మంది ఇళ్లను స్వీకరించగా, మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఖర్చు ఎంతైనా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఇప్పటివరకు కేటాయించని ఇళ్లను త్వరలో పేదలకు అందజేస్తామని తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన ఇళ్లను కూడా త్వరలో పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, పూర్తయిన ఇళ్లను త్వరగా లబ్ధిదారులకు అందజేయాలని, నాసిరకంగా ఉన్న ఇళ్లను మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తేవాలని సూచించారు. ప్రభుత్వం పారదర్శకంగా అర్హులకు ఇళ్లు కేటాయించాలని కోరారు.

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేల కేసు

## స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు



పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు



## 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# రాష్ట్రంలో పెట్రో, గ్యాస్ కొరత లేదు

మొదటి పేజీ తరువాయి

భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అమ్రాబాద్ గిరిజనులకు పూర్తి అండ

## వారికి ప్రత్యామ్నాయ కాలనీ నిర్మాణం

## ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం

## నగదు అందచేసిన డిప్యూటి సిఎం భట్టి

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో నివసిస్తున్న గిరిజనుల పునరావాసానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల అభీష్టం మేరకే పునరావాసం చేపడుతున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదటి దశలో నాలుగు గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో 14 గిరిజన కుటుంబాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా 160 కుటుంబాలకు నగదు పరిహారం ఇవ్వగా, 257 కుటుంబాలకు ఇల్లు, 5 ఎకరాల భూమిని కేటాయిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బచారం వద్ద ఆధునిక సదుపాయాలతో పునరావాస కాలనీని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం రూ.62.55 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. పునరావాసం తర్వాత గిరిజన కుటుంబాలకు పక్కా ఇళ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. గిరిజన పిల్లలకు ఆధునిక పాఠశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కూడా కల్పించనున్నారు. దేశంలోనే అత్యధిక పరిహారాల్లో ఒకటిగా భావిస్తున్న రూ.15 లక్షల ప్యాకేజ్ ద్వారా గిరిజనులకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈ పునరావాసం ద్వారా సుమారు 1501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరణకు అవకాశం లభించనుంది. పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు ఇది కీలకంగా మారనుంది. బచారం పునరావాస కాలనీని మోడల్ గ్రామంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి

గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ఆలోచనను ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో గృహ ఉపయోగ, వ్యవసాయ రంగానికి సంబంధించి 81 గ్రామాల్లో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తి పక్రియను చేపడుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా 38,216 గ్రామాలు, 16,078 వ్యవసాయ పంప్ సెట్ లకు సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. గృహ ఉపయోగ రూఫ్ టాప్ సోలార్ కింద పీఎం సూర్యగర్ ప్రభుత్వ బిజిలీ కింద 40, 349 గృహాల్లో టు కే సామర్థ్యం రూఫ్ ఆఫ్ సోలార్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు వ్యవసాయ సేవలు కింద పీఎం కుసుమ్ కాంపోనెంట్ సి కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా 16,708 వ్యవసాయ సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

- నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత
- బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు



అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింద్గి ÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఒ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతున్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఒ, ఎక్షఅఒ, ఃఖఅఒ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇఃూక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

**4 పేజీల రాజీనామా లేఖ విడుదల**

- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా.. పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పదం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# వేములవాడలో 7వ రోజు పూజలు
# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు







**వేములవాడ ప్రజాదివాస్ మార్చి 25** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ సీతా రామ ుల కళ్యాణోత్సవాల్లో భాగంగా 7వ రోజు పూజా కార్యక్రూలు భక్తిశ్రద్ధలతో వైభవ ంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భం గా శ్రీ సీతారాముల స్వామివారికి ఎ ఓంచోపనిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ రామచం ద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు.అలాగే పుణ్యావ చనం, యాగశాల ప్రవేశం, అంకురా ర్పణ, అగ్ని ప్రతిష్ఠ వంటి యాగశాల కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతా చంద్ర రామస్వామి నవరాత్రోత్సవాల్లో భాగంగా యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కన్యాదాతలుగా మరింగంటి విజయసారథి-- కర్ణ దంపతులు పాల్గొనగా, వేద పండితులు ఆచార్యులుగా వ్యవహరించారు.శ్రీరామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీరామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు. ఈ రోజు సాయంత్రం 4:30 గంటలకు శంకరమఠంలో రామాయణ ప్రవచనం నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.

# నిరుద్యోగ యువత పారిశ్రామిక పథకాలను
# సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్

### ముద్ర యోజనపై శిక్షణ: స్వయం ఉపాధిపై సర్పంచ్ మరియు అధికారుల సూచన





**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 25**వేములవాడ గ్రామీణ మండలం బొల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ =ూవీూ కార్య క్రమంలో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. హనుమంతు మార్గదర్శకత్వంలో పారిశ్రామిక పథకాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత మరియు మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సదవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ముద్ర యోజన వంటి వాటి ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు పొంది సొంతంగా వ్యాపారాలు ప్రారంభించవచ్చని సూచించారు. గ్రామంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వల్ల నిరుద్యోగులకు సరైన మార్గదర్శకత్వం లభిస్తుందని ఆమె ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి. హనుమంతు మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలకు ఉండాల్సిన లక్షణాలు, మార్కెట్ పరిశోధన ప్రాముఖ్యతను వివరించారు.ూవీవీ,ూవీజు+ూ,ూవీఖీవీజు వంటి పథకాల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించి యువతకు దిశానిర్దేశం చేశారు. డిస్ట్రిక్ట్ లెవల్ ట్రైనర్ జి. వంశీకృష్ణ మరియు చార్టర్డ్ అకౌంటెంట్ టి. అంజనేయులు ఉద్యమ్ సర్టిఫికేట్ ప్రాముఖ్యత, స్టార్టప్‌లను మీవీజులుగా ఎలా తీర్చిదిద్దాలో వివరించారు. ఈ కార్యక్రమాన్ని జుణజ మేనేజర్ కె. జయంత్, అసిస్టెంట్ మేనేజర్ టి. వెంకట శివసాయి విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని యువత, ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.



### - డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 84 మంది మందు బాబులకు జరిమానాలు.
### - వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 84 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 46 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,21 మందికి ఒక్కొక్కరికి4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

**ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...**

ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్

### - ఇంధన కొరత ఉందనేది కేవలం తప్పుడు వార్త



**వేములవాడ ప్రజాదివాస్ మార్చి 25** దీనివల్ల ప్రజలు అనవసరంగా బంకుల వద్ద క్యూ కడుతున్నారు. ప్రస్తుతం ూజూ, వంటి కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయి. సరఫరా గొలుసు ఎక్కడా ఆగలేదు.భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 నుండి 3 రెట్లు విక్రయాలు పెరిగాయి.దీనివల్ల కొన్ని బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ అయిపోవచ్చు, కానీ అది కొరత కాదు. పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాల్లో, క్యాన్లలో నింపి నిల్వ చేయడం ూజుూ నిబంధనలకు విరుద్ధం. ఇది చాలా ప్రమాదకరం మరియు అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చు.ప్రజలు తమకు అవసరమైనంత మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వ చేయవద్దని అసోసియేషన్ కోరింది.తప్పుడు వార్తలను నమ్మకండి లేదా ప్రచారం చేయకండి. బాధ్యతాయుతంగా వ్యవహరించండి.బొల్లారం సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ ఆధ్వర్యంలో పారిశ్రామిక అవగాహన సదస్సు

## దళిత క్రైస్తవుల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై న్యాత నవీన్ స్పందన



**వేములవాడ ప్రజాదివాస్ మార్చి 25** దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు వెలువరించిన తాజా తీర్పుపై వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ స్పందించారు. ఈ తీర్పు రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలకు భిన్నంగా ఉందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, మరియు 25 ప్రకారం ప్రతి పౌరుడికి సమానత్వం, మత స్వేచ్ఛ ఉండాలని ఆయన గుర్తు చేశారు. కేవలం మతం మారిన కారణంతో దళిత క్రైస్తవులను ఎస్సీ హక్కులకు దూరం చేయడం సరికాదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సామాజిక వివక్ష ఇంకా కొనసాగుతోందని, గతంలో జరిగిన కారంచేడు, చుండూరు వంటి సంఘటనలే దీనికి నిదర్శనమని వివరించారు. ఈ తీర్పు కారణంగా లక్షలాది మంది దళిత క్రైస్తవులు, ముస్లింలకు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద లభించే రక్షణలు కోల్పోయే ప్రమాదం ఉందని న్యాత నవీన్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తీర్పుపై పునర్విచారణ కోరాలని, అవసరమైతే చట్టపరమైన సవరణల ద్వారా అణగారిన వర్గాల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం ప్రజలందరికీ అందాలని ఆయన స్పష్టం చేశారు.

## అగ్రహారం హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు...

### - రూ. 6.07 లక్షల ఆదాయం..



**వేములవాడ అర్బన్ మండలం** అగ్రహారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ హనుమాన్ దేవాలయంలో బుధవారం స్వామివారి హుండీ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. గత 8 నెలల కాలానికి గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా, ఆలయానికి మొత్తం రూ. 6,07,481 (ఆరు లక్షల ఏడు వేల నాలుగు వందల ఎనభై ఒకటి) ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శరాజమౌళి సమక్షంలో ఈ లెక్కింపు ప్రక్రియ కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరీశెట్టి మహేందర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి (జూ) ఉడుతల వెంకన్న, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపులో సిరిసిల్ల సత్యసాయి సేవ సమితి సభ్యులు మరియు స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొని తమ సేవలను అందించారు. స్వామివారిపై భక్తులకున్న అచంచలమైన విశ్వాసానికి ఈ ఆదాయమే నిదర్శనమని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి

**వారంలో రెండు రోజులు సేవలు అందుబాటులో..**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎల్లారెడ్డిపేటలో భవిత కేంద్రం ప్రారంభం**







**ఎల్లారెడ్డిపేట, మార్చి -25 ప్రజా దివాస్**దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు? ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని, స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి అండగా నిలిచిన నాయకుడు




**రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 25 ప్రజా దివాస్** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు సయ్యద్ జుబేర్ .. ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందినసీఈసీ విద్యార్థి వైష్ణవి కి ఇంట్లో ఆర్థిక పరిస్థితులు ఇబ్బంది ఉండగా రాచర్ల జూనియర్ కాలేజ్ యజమాన్యం36000 ఫీజు వేశారు. కాలేజీ యజమాన్యంతో బిఆర్ఎస్వి నాయకులు జుబేర్ మాట్లాడడంతో 26000 ఫీజు కుదించారు. చెప్పగానే స్పందించి మేనేజ్మెంట్ తో మాట్లాడిన బీఆర్ఎస్వి నాయకుడు జుబేర్ కు విద్యార్థి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు. నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న జుబేర్ ను పలువురు అభినందించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్: ఎస్సై ప్రశాంత్ రెడ్డి




**కొనరావుపేట/ప్రజాదివాస్ మార్చి 25** కోనరావుపేట మండల పరిధిలోని మూల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్ట ర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కోన రావుపేట ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి సమయంలో కమ్మరిపేట తండాకు చెందిన మాలోతు రామ్ రెడ్డి (40), తండ్రి మంగ్య, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన ట్రాక్టర్ (నెం. టిఎస్23టి9817, ట్రాలీ నెం. టిఎస్23టి9818) ద్వారా మూల వాగు నుండి ఇసుకను దొంగతనంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న సదరు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిం చామని ఎస్సై పేర్కొన్నారు. నిందితుడు మాలోతు రామ్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ధర్మారం సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల(బీఆర్సీ) తయారీ కేంద్రం ప్రారంభం

**కొనరావుపేట/ప్రజా దివాస్ మార్చి 25** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో కషాయాలు, సేంద్రియ ఎరువు అలాగే తయారీ విధానం పశువుల పెంపకం ఇతర అంశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాకు 9 బయో ఇన్ ఫుట్ రిసోర్స్ సెంటర్ (బీఆర్సీ)సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయలు అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించేందుకు ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. దీంతో నేలకు పర్యావరణానికి ఎంతో మేలు అని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

**మానసిక సమస్యలు ఉన్న వారికి 14416 ద్వారా టెలీ మానస్ 24ని7 అందుబాటులో..**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల, మార్చి - 25 ప్రజా దివాస్** అన్ని శాఖల అధికారులు సమన్వయంతోడ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు .జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్లైన్ ద్వారా 24ని7టెలీ మానస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ప్రజా పాలన**

**- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎల్లారెడ్డిపేటలో హౌసింగ్ మోడల్ హౌస్, గుండారంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు**



**ఎల్లారెడ్డిపేట, మార్చి - 25 ప్రజా దివాస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హౌసింగ్ మోడల్ హౌస్ ను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కింద ఎంపిక చేసిన పైలెట్ గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం గుండారానికి చెందిన సిద్ధాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీత ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి పండుగ వాతావరణంలో ప్రారంభిం చారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదాఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 10 శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. హౌసింగ్ శాఖ ఆద్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్ లో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం సూచించిన ధరలోనే ఇండ్లను నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని, లబ్ధిదారులకు అన్ని రకాల సామగ్రి, పనివారు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటిదాకా 777 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

